@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
ఆదివారం 1 నవంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి!
- 13 కార్పొరేషన్లు.. 87 మున్సిపాలిటీల్లో రేపు ఎన్నికలు
- 75 వేల మంది సిబ్బందితో పోలింగ్ నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు
- సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో పర్యవేక్షణ
- ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీల్లో పోలింగ్ జరగనుంది. ఇప్పటికే కార్పొరేషన్లలో 118 మంది కార్పొరేటర్లు, మున్సిపాలిటీల్లో 756 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పునేఠా వివరించారు. మిగిలిన స్థానాలకు ఓటింగ్ నిర్వహించేందుకు సుమారు 75 వేల మంది సిబ్బందిని విధుల్లో నియమించినట్లు చెప్పారు. ప్రతి ఓటరూ ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు - మిగతా3లో



బాధిత విద్యార్థినికి అండగా సీఎం చంద్రబాబు!

- రాప్తాడు ఘటనపై తల్లి కి ఫోన్.. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- బాధితురాలి తల్లితో మాట్లాడిన ముఖ్యమంత్రి
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ
- వైద్య చికిత్సపై ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఆరా
- మరో విద్యార్థినికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అనంతపురం/అమరావతి

రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా - మిగతా3లో



దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు

ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..

2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

దిల్లీలో మాక్ పార్లమెంట్





జగన్ అక్రమాస్తుల కేసుల్లో కదలిక!

- 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లపై వేగం పెంచిన సీబీఐ కోర్టు
- భారతీ సిమెంట్స్ కేసులో వాదనలు ప్రారంభం
- ఆరు ఛార్జిషీట్లలో 45 పిటిషన్లపై విచారణ పూర్తి
- సీబీఐ, ఈడీ కేసుల్లో 141 డిశ్చార్జి పిటిషన్లు
- మరో 9 ఈడీ ఛార్జిషీట్లు పెండింగ్‌లోనే

హైదరాబాద్

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో విచారణ ప్రక్రియ మళ్లీ వేగం పుంజుకుంటోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లపై సీబీఐ కోర్టు వరుసగా విచారణ చేపడుతోంది. తాజాగా భారతీ సిమెంట్స్ కేసులో దాఖలైన డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు ప్రారంభించింది. ఇప్పటివరకు ఆరు ఛార్జిషీట్లకు సంబంధించి 45 డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు పూర్తయ్యాయి. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన మొత్తం - మిగతా3లో


మరో తుపాను ముప్పు.. అప్రమత్తంగా ఉండాలి!



- నవంబర్ 2 నుంచి 4 వరకు దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- వాయుగుండం తుపానుగా బలపడే అవకాశం
- ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- మొబైల్ నెట్‌వర్క్ నిలిచిపోకుండా జనరేటర్లు ఏర్పాటు
- కొబ్బరి, అరటి రైతులకు పంట నష్టపరిహారం
- అర్నబ్ తుపాను పునరుద్ధరణ పనులపైనా సమీక్ష

అమరావతి

రాష్ట్రానికి మరో తుపాను ముప్పు పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఆదివారం నాటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3, 4 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని - మిగతా3లో



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- ఇస్రో శాటిలైట్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న అల్పపీడనం
- ఏపీ తీరంలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులకు అవకాశం

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చిరస్మరణీయం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా



ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు

చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు

సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు.. దౌత్యానికే ప్రాధాన్యం

ఎల్‌పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి



భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

ఏక్తానగర్: దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్న భారత వ్యతిరేక శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశంలో విభజనను ప్రోత్సహించేందుకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలు, వదంతులను వ్యాప్తి చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించి, దేశంలో అస్థిరతకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, జాతీయ సమైక్యతే భారతదేశానికి అతిపెద్ద బలమని స్పష్టం చేశారు.

ఐక్యతే దేశానికి రక్షణ కవచం!

ప్రపంచవ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సంక్షోభం నెలకొన్నప్పటికీ భారత పౌరులపై వాటి ప్రభావం పడకుండా సమర్థంగా ఎదుర్కొన్నామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై ఆంక్షలు విధించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. భారీ జనాభా, పరిమిత స్వదేశీ పెట్రోలియం ఉత్పత్తి ఉన్న భారత్‌లోనూ తీవ్ర సంక్షోభం తలెత్తుతుందని గతంలో అంచనాలు వెలువడ్డాయని చెప్పారు. అయితే దేశ ప్రజల సహకారం, ప్రభుత్వ సమర్థవంతమైన చర్యలతో సంక్షోభాన్ని ఎదుర్కోగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులు నెలకొన్న వేళ భారతీయుల ఐక్యతే దేశానికి



అతిపెద్ద రక్షణ కవచమని ఉద్ఘాటించారు.

పేదరికంపై గత పాలకులపై విమర్శలు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చలు జరుగుతూనే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. పేదరికాన్ని తొలగిస్తామని హామీలిచ్చి గతంలో పలువురు ఎన్నికల్లో ఓట్లు అడిగారని విమర్శించారు. పేదరిక నిర్మూలన నినాదాలు చేసినవారు వ్యక్తిగతంగా మరింత సంపన్నులయ్యారని వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం భారత్ అపూర్వమైన శక్తి, దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని, ప్రజల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసమే దేశ పురోగతికి ప్రధాన బలమని పేర్కొన్నారు.

ఉక్కుమనిషికి ఘన నివాళులు

ఉక్కుమనిషి, భారత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రత, ఐక్యత, జాతి నిర్మాణం కోసం పటేల్ చేసిన సేవలను కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, సమర్థవంతమైన భారతదేశ నిర్మాణానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న సాయుధ దళాల పరేడ్

పటేల్‌కు నివాళులర్పించిన అనంతరం ఏక్తానగర్‌లో సాయుధ దళాల పరేడ్ అట్టహాసంగా నిర్వహించారు. నర్మదా మాత విగ్రహం నుంచి రెప్లికా గార్డెన్ వరకు సాగిన ఈ కవాతులో సుమారు 10 వేల మంది పోలీసు, పారామిలటరీ సిబ్బంది పాల్గొన్నారు. వాయుసేన నిర్వహించిన ఫ్లైపాస్ట్, భద్రతా బలగాల మోటార్ సైకిల్ విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మార్షల్ ఆర్ట్స్, అశ్వ, ఒంటె దళాల కవాతు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 4,700 మంది కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పాయి.

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

దిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ఇండీ కూటమి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆయనకు వ్యతిరేకంగా 'బహిరంగ ప్రజా అభిశంసన' తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. శనివారం దిల్లీలో రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై ప్రతిపక్ష నేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే పనిచేస్తున్నారు!

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘాన్ని నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. దీనివల్ల సామాన్యుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందని విమర్శించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, రాజ్యాంగబద్ధ సంస్థ గౌరవాన్ని కాపాడాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. సీఈసీపై వ్యక్తిగత విద్వేషం లేదని, ఆయన పనితీరుపైనే తమ అభ్యంతరాలని పేర్కొన్నారు.

2023 చట్టాన్ని రద్దు చేయాలి

ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఖర్గే డిమాండ్



చేశారు. ఆ చట్టం సీఈసీకి విస్తృతమైన రక్షణ కల్పిస్తోందని విమర్శించారు. రాష్ట్రపతికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా లేని స్థాయి రక్షణను సీఈసీకి కల్పించారని ఆరోపించారు. ఈ చట్టం ఆమోదం పొందిన సమయంలో 145 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు.

14 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 14 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఖర్గే ఆరోపించారు. అక్రమంగా తొలగించిన ఓట్లను తిరిగి పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండాలంటే భవిష్యత్తులో అన్ని ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలని ఇండీ కూటమి కోరుతోందని తెలిపారు.

ఓటు హక్కును కాపాడాలి

18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతకు దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కల్పించారని ఖర్గే గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ హక్కును బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. తాము చొరబాటుదారుల కోసం ఓటు హక్కును కోరడం లేదని, భారత పౌరులందరి రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.

ఇందిరా గాంధీకి నివాళులు

మాక్ పార్లమెంట్ సమావేశానికి ముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఖర్గే నివాళులర్పించారు. లోక్‌సభను తలపించేలా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఇండీ కూటమి నేతలు, ప్రతిపక్ష ఎంపీలు హాజరయ్యారు.

దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

దిల్లీ: దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది. ఎన్నికల సంఘం పనితీరు, ఓటు హక్కుల పరిరక్షణ అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ఇండీ కూటమి నిర్ణయించింది. ఇందులో భాగంగా నవంబర్ 1న దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ర్యాలీలో రాజకీయ పార్టీలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. అయితే మార్చ్‌కు అనుమతి లేదని దిల్లీ పోలీసులు ప్రకటించడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పోరాటం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ పరిణామాలకు నిరసనగా ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని తన ఎక్స్ ఖాతా ద్వారా పిలుపునిచ్చారు. నవంబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు కన్నాట్ ప్లేస్--మింటో రోడ్ జంక్షన్ నుంచి మార్చ్ ప్రారంభమై రామ్‌లీలా మైదానం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ర్యాలీలో పాల్గొనేందుకు ప్రజలు దిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు అమిత్ షా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మార్చ్‌కు అనుమతి లేదన్న పోలీసులు

రాహుల్ గాంధీ ప్రకటనపై స్పందించిన దిల్లీ పోలీసులు.. కన్నాట్ ప్లేస్ నుంచి మార్చ్ నిర్వహించేందుకు తమకు ఎలాంటి దరఖాస్తు అందలేదని స్పష్టం చేశారు. అయితే



ఎంపీలు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత వాహనాల్లో కాన్‌స్టిట్యూషన్ క్లబ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. గతంలో నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్‌లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

దిల్లీలో భారీ భద్రత.. ట్రాఫిక్ మళ్లింపులు

ఇండీ కూటమి ర్యాలీ నేపథ్యంలో దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. రామ్‌లీలా మైదానం పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. సెంట్రల్ దిల్లీ పోలీసు విభాగాలతో పాటు అదనపు పారామిలటరీ బలగాలను మోహరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు కీలక మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. నేతాజీ సుభాష్ మార్గ్, రాజ్‌ఘాట్, దిల్లీ గేట్, ఐటీఓ, అజ్మేరీ గేట్, రంజీత్ సింగ్ ఫ్లైఓవర్, ఝండేవలన్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టనున్నారు. రైలు ప్రయాణికులు ముందస్తుగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచించారు.

ఎన్ని అడ్డంకులొచ్చినా ర్యాలీ నిర్వహిస్తాం

ఇండీ కూటమి ర్యాలీకి దేశవ్యాప్తంగా ప్రజలు తరలివస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ర్యాలీ నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. దేశం నలుమూలల నుంచి ప్రజలు దిల్లీకి బయలుదేరారని, ఇప్పటివరకు దిల్లీ చూసిన అతిపెద్ద ర్యాలీల్లో ఇది ఒకటిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అభిశంసన నోటీసు తిరస్కరణపై ఆగ్రహం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానానికి సంబంధించిన నోటీసును తిరస్కరించడంపై వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వంద మందికి పైగా పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన నోటీసును కనీసం పరిశీలనకు స్వీకరించాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపైనా స్పందిస్తూ, ప్రతిపక్షాల డిమాండ్లను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు.

ఖైబర్ పఖ్తుంఖ్వాపై పాక్ సైన్యం కన్ను.. ఖనిజ సంపదే లక్ష్యమా?

పాకిస్థాన్ సైన్యం అనుసరిస్తున్న కఠిన వైఖరి, ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలకు దారితీస్తున్నాయి. బలప్రయోగంతోనే తిరుగుబాట్లను అణచివేయవచ్చనే ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ 'హార్డ్-స్టేట్' సిద్ధాంతం ఇప్పుడు ఈ ప్రావిన్స్‌లో పరీక్షకు నిలిచింది. అయితే, ఈ చర్యల వెనుక అసలు లక్ష్యం ప్రావిన్స్‌లోని అపారమైన ఖనిజ సంపదను చేజిక్కించుకోవడమేనని అంతర్జాతీయ నివేదికలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. 'గ్రీక్ సిటీ టైమ్స్' ప్రచురించిన ఒక కథనం ప్రకారం.. ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఎన్నికైన ప్రభుత్వాన్ని అకస్మాత్తుగా రద్దు చేసి, ఎమర్జెన్సీ విధించడం వెనుక పెద్ద వ్యూహం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 11న రాజ్యాంగంలోని ఆర్టికల్ 232, 234 కింద అత్యవసర అధికారాలను ఉపయోగించి ఫెడరల్ ప్రభుత్వం ప్రావిన్స్‌లో గవర్నర్ పాలన విధించింది. ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిదిని కస్టడీలోకి తీసుకుంది.



పాకిస్థాన్ 18వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఖనిజాలు ప్రావిన్సుల ఆధీనంలో ఉంటాయి. తాజా చర్యలతో ప్రావిన్షియల్ అసెంబ్లీ రద్దవడంతో, ఖనిజాలపై ఫెడరల్ ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ లభించినట్లయింది. దాదాపు 4 కోట్ల జనాభా, బలమైన రాజకీయ వ్యవస్థ, ఇప్పటికే కొనసాగుతున్న సాయుధ తిరుగుబాటు, పొరుగునే శత్రుదేశంగా భావించే ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు వంటి క్లిష్టమైన పరిస్థితులున్న ఖైబర్ పఖ్తుంఖ్వాలో సైనిక వ్యూహం బెడిసికొట్టే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భద్రతా వైఫల్యాల కారణంగానే ఎమర్జెన్సీ విధించామని ఇస్లామాబాద్ చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. 2026 ప్రథమార్ధంలోనే 122 మంది పోలీసులు మరణించగా, హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చివేయడం, ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం, ప్రావిన్స్ వనరులను కేంద్రం, విదేశీ కొనుగోలుదారులకు అప్పగించే ప్రయత్నం చేయడం వంటి చర్యలు తీవ్రవాద గ్రూపులకు కొత్త ఆయుధాన్ని అందించినట్లే అవుతుందని ఆ నివేదిక హెచ్చరించింది. ఇది ఖైబర్ పఖ్తుంఖ్వాను కూడా బలూచిస్థాన్ లాగా పాలనారహిత ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉందని, ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయం కంటే భద్రతాపరమైన నష్టమే ఎక్కువగా ఉంటుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

బంగాళాఖాతంలో మరో తుపాను రూపుదిద్దుకుంటోంది. అర్నబ్ తుపాను తీరం దాటిన కొద్ది రోజులకే, ఆగ్నేయ బంగాళాఖాతంలో మేఘాలు దట్టంగా ఏర్పడి ఒక వ్యవస్థగా మారుతున్న దృశ్యాలను ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ శనివారం ఉదయం గుర్తించింది. ఈ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతుండటంతో అధికారులు దీనిని నిశితంగా గమనిస్తున్నారు. అక్టోబర్ 29న దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనంగా మొదలైన ఈ వ్యవస్థ, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. అక్టోబర్ 31 సాయంత్రం నాటికి ఇది వాయుగుండంగా బలపడింది. రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేస్తోంది. తాజా శాటిలైట్ చిత్రాల్లో ఒక సుడి లాగా వాయుగుండం స్పష్టంగా కనిపిస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవుల్లో, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడవచ్చని, ఆ సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ప్రస్తుతానికి పోర్టులకు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు.

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

ఏక్తానగర్/దిల్లీ: అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉక్కుమనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రత, ఐక్యత, జాతి నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు కూడా పటేల్‌కు నివాళులర్పించారు.

దేశ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేశారు: మోదీ

సర్దార్ వల్లభాయ్ పటేల్ బలమైన భారతదేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశ సేవలో ఆయన చేసిన త్యాగం, చూపిన అంకితభావం ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఎక్స్ వేదికగా వెల్లడించారు. అఖండ భారత నిర్మాత, జాతి ఉక్కుమనిషికి హృదయపూర్వక వందనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.

ఆధునిక భారత రూపశిల్పి: రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లోని గణతంత్ర మండపంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆధునిక భారతదేశ ప్రధాన రూపశిల్పిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. దేశంలోని సంస్థానాల ఏకీకరణతో పాటు పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటులో పటేల్ చారిత్రాత్మక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పటేల్ జీవితం, ఆదర్శాల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.

దేశాన్ని ఏకం చేసిన మహానేత: అమిత్ షా

సంస్థానాలుగా విడిపోయిన దేశాన్ని తన దూరదృష్టితో ఏకం చేసి బలమైన భారతదేశానికి పటేల్ పునాది వేశారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. అఖిల భారత సర్వీసుల ఏర్పాటుతో దేశ పరిపాలనా వ్యవస్థకు పటిష్టమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఖేడా, బర్డోలీ సత్యాగ్రహాల ద్వారా రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రజాసేవకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన పటేల్ త్యాగం, దేశభక్తి ప్రతి పౌరుడికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ నిర్మాణంలో ఆయన ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎక్స్ వేదికగా సందేశమిచ్చారు.

దిల్లీలో ప్రముఖుల పుష్పాంజలి

పటేల్ జయంతి సందర్భంగా దిల్లీలోని సర్దార్ పటేల్ చౌక్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, బీజేపీ ఎంపీ బాన్సురి స్వరాజ్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తూ దేశ ప్రజల్లో సమైక్యతా భావాన్ని చాటిచెబుతున్నారు.

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

అట్లాంటా: ప్రపంచ ఇంధన సరఫరాలో ఆంక్షలు, రవాణా మార్గాల్లో అడ్డంకులు సృష్టించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చమురు, సహజ వాయువు సరఫరాలో అంతరాయాలు కలిగించడం, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో అస్థిరత పెరుగుతోందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన వాణిజ్యాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు కొన్ని దేశాలు వ్యూహాత్మక చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అమెరికాలోని అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సరఫరాలో అనిశ్చితి.. ధరల్లో అస్థిరత

ప్రపంచం ప్రస్తుతం ఇంధన ఉత్పత్తి కొరత కంటే సరఫరాలో అనిశ్చితి, అంతరాయాలు, ధరల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కొంటోందని జైశంకర్ పేర్కొన్నారు. ఆంక్షలు, కీలక రవాణా మార్గాల్లో అడ్డంకుల కారణంగా ఇంధన మార్కెట్లలో తరచూ ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వీటి ప్రభావం ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలపై అధికంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన మార్కెట్లు అందరికీ అందుబాటులో ఉండేలా, సరఫరాలో స్థిరత్వం ఉండేలా జీ20 దేశాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

ఎల్‌పీజీ సరఫరా అత్యంత కీలకం

భారత్‌కు వంట ఇంధనంగా ఉపయోగించే ఎల్‌పీజీ నిరంతరాయంగా, సమ్మకంగా అందుబాటులో ఉండటం అత్యవసరమని జైశంకర్ స్పష్టం చేశారు. కొన్ని దేశాలు చమురు, సహజ వాయువు సరఫరాకు సంబంధించి తమకు అనుకూలంగా మినహాయింపులు ప్రకటించడం అంతర్జాతీయంగా ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక దేశం తీసుకునే నిర్ణయాలు ఇతర దేశాలపై చూపే ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయరాదని సూచించారు.

సైనిక పరిష్కారాలు పనిచేయవు

అంతర్జాతీయ సమస్యలకు సైనిక చర్యలు శాశ్వత పరిష్కారం చూపలేవని, దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. సముద్రయాన సిబ్బందిపై దాడులను తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలకు అనుగుణంగా నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించాలని, నౌకలు, నావికులపై దాడులను నిలిపివేయాలని కోరారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా ఇంధనం, ఆహారం, ఎరువుల సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు ఈ పరిణామాల భారాన్ని అధికంగా మోస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలు అవసరం

మార్కెట్లలోకి ఉత్పత్తులను అధికంగా మళ్లించడం, సరఫరా గొలుసులను ఆయుధాలుగా ఉపయోగించడం, ఇతర దేశాలకు మార్కెట్ ప్రవేశాన్ని అడ్డుకోవడం వంటి చర్యలు పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని జైశంకర్ విమర్శించారు. ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు, పటిష్టమైన సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణ నుంచి రీసైక్లింగ్ వరకు భారత్ ప్రత్యేక జాతీయ మిషన్‌ను అమలు చేస్తోందని వివరించారు. ఇంధన నిల్వలు, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, జీవ ఇంధనాల అభివృద్ధికి అంతర్జాతీయ పెట్టుబడులు, ఆర్థిక సహకారం పెరగాలని సూచించారు. ఉగ్రవాద ముప్పును కూడా వ్యూహాత్మక కారణాలతో విస్మరించరాదని హెచ్చరించారు.

పలు దేశాల మంత్రులతో ద్వైపాక్షిక చర్చలు

జీ20 సమావేశం సందర్భంగా జైశంకర్ కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించడంపై చర్చించారు. అర్జెంటీనా విదేశాంగ మంత్రి పాబ్లో క్విర్నోతో వాణిజ్యం, కీలక ఖనిజాలు, రక్షణ, అణు సహకారంపై మాట్లాడారు. మెక్సికో విదేశాంగ మంత్రి రాబర్టో వెలాస్కో అల్వారెజ్, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా, జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తోనూ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చలు జరిపారు.

మరో తుపాను ముప్పు.. అప్రమత్తంగా ఉండాలి!

-మొదటిపేజీ తరువాయి

సీఎం సూచించారు.

అమరావతిలోని సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి శనివారం చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, రాబోయే తుపాను ప్రభావం, ఇటీవల అర్నబ్ తుపాను కారణంగా జరిగిన నష్టం, చేపడుతున్న పునరుద్ధరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కదలికలను ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఆరు గంటలకోసారి దాని గమనాన్ని అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

నెట్‌వర్క్ నిలిచిపోకుండా జనరేటర్లు..

తుపాను సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినా మొబైల్ నెట్‌వర్క్ సేవలు కొనసాగాలని సీఎం సూచించారు. ఇందుకోసం అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఎస్ఎన్ఎల్‌కు చెందిన 4,500 టవర్లతో పాటు ఇతర



టెలికాం నెట్‌వర్క్‌లకు కూడా నిరంతర విద్యుత్ అందించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అత్యవసర సమయంలో సమాచార వ్యవస్థలు పనిచేయడం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

కొబ్బరి రైతులకు పరిహారం..


ఇటీవల అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించే అంశంపైనా చంద్రబాబు సమీక్షించారు. కొబ్బరి పంట దెబ్బతిన్న 1,293 హెక్టార్లకు హెక్టారుకు రూ.54 వేల చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు. నేలకొరిగిన, చెట్ల తలలు దెబ్బతిన్న ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం చెల్లించాలని సూచించారు. రాష్ట్రంలో సుమారు 1.95 లక్షల కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

అరటి రైతులకూ ఆర్థిక సాయం..

తుపాను ప్రభావంతో సుమారు 15 వేల హెక్టార్లలో అరటి పంట దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. బాధిత రైతులకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మరో తుపాను ముప్పు నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

బెంగళూరు ప్యాలెస్ రగడ - రాజకీయంగా డ్యామేజ్?

కడప : తెలుగు రాష్ట్రాల రాజకీయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదాలు ఇప్పుడు చౌరస్తాకు వచ్చాయి. వైఎస్ కుటుంబంలో ఇప్పటికే సరస్వతి పవర్ షేర్లతో పాటు పలు ఆస్తుల వ్యవహారాలు ఎన్‌సిఎల్‌టి కోర్టు మెట్లు ఎక్కగా, తాజాగా బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదం సరికొత్త రాజకీయ దుమారాన్ని రేపుతోంది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఈ శత్రుత్వంలో.. వైఎస్సార్ కూతురు షర్మిల తన కుమార్తె అంజలి వివాహ వేడుకను యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించడం, దానికి జగన్ భద్రతా కారణాలు చెబుతూ అనుమతించకపోవడం రాజకీయ వర్గాల్లో విస్తుపోయేలా చేస్తోంది. ఈ బెంగళూరు ప్యాలెస్ కేవలం ఒక విలాసవంతమైన భవనం మాత్రమే కాదు, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే కుటుంబం కోసం నిర్మించిన ఆస్తి. గతం నుండి షర్మిల ఇక్కడ సుదీర్ఘకాలం నివాసముండటంతో పాటు, కుటుంబ అవసరాలకు ఇది నిలయంగా మారింది. అందుకే తన కూతురు వివాహ శుభలేఖలలో కూడా షర్మిల వివాహ వేదికగా యలహంక ప్యాలెస్‌ను ముద్రించి ఆహ్వానాలు కూడా పంచారు. అయితే, నా ఇంట్లోకి వివాహ కేటరింగ్, ఈవెంట్ మేనేజర్లు, ఫోటోగ్రాఫర్లు రావడం వల్ల నా భద్రతకు, ప్రైవసీకి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది అంటూ జగన్ లేఖ రాయడం, హైదరాబాద్ లోటస్ పాండ్‌ను వాడుకోవాలని సూచించడంపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తండ్రి వైఎస్సార్ కట్టించిన ఆస్తిలో తనకూ సమాన హక్కు ఉందని ఆమె వర్గం సెంటిమెంట్ అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తోంది. ఈ వివాదంలో సామాజికంగా, రాజకీయంగా లభిస్తున్న ప్రజాభిప్రాయాన్ని గమనిస్తే, సానుభూతి పవనాలు పూర్తిగా షర్మిల వైపే వీస్తున్నాయి. ఎంత రాజకీయం ఉన్నా, కన్న చెల్లెలి కూతురు పెళ్లికి.. అదీ సొంత మేనకోడలి కళ్యాణానికి ప్యాలెస్‌ను తిరస్కరించడం ఏ రకమైన సంస్కృతి అని నెటిజన్లు, ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఏపీలోని ప్రత్యర్థి పార్టీలు ఎన్డీయే, టీడీపీ నేతలు కూడా జగన్ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. సొంత చెల్లెలికి, మేనకోడలికి న్యాయం చేయలేని నాయకుడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు? అంటూ చంద్రబాబు, నారా





లోకేష్ విమర్శలు గుప్పిస్తుండటం వైఎస్సార్‌సీపీని తీవ్ర ఇరకాటంలో పడేసింది.ఇక పొలిటికల్ ఇమేజ్ పరంగా చూస్తే జగన్ మోహన్ రెడ్డికి ఈ ఘటన వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు. 2024 ఎన్నికల ఘోర పరాజయం తర్వాత వైఎస్సార్‌సీపీ మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇటువంటి పర్సనల్ ఇష్యూస్ జగన్ ప్రజాదరణను మరింత దిగజారుస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, వైఎస్ విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటంతో.. జగన్ వద్ద పనిచేస్తున్న రాజకీయ సలహాదారులు, కోటరీ ఆయనకు సరైన సలహాలు ఇవ్వడంలో ఘోరంగా విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక, చట్టపరమైన, ప్రైవసీ సాకులు చెప్పి మేనకోడలి పెళ్లిని నిరోధించడం కంటే, పెద్ద మనసుతో వేడుకకు అనుమతిస్తే రాజకీయంగా పాయింట్లు స్కోర్ చేసే అవకాశం ఉండేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.జగన్ వైఖరి వెనుక ఉన్న పట్టుదల లేదా మంకుపట్టుదల ఆయనను రోజు రోజుకూ జనాల్లో ప్రతికూల నాయకుడిగా నిలబెడుతోంది. నేను చెప్పిందే వేదం, నా మాటే శాసనం అనే దోరణి రాజకీయంలోనైనా, కుటుంబంలోనైనా దెబ్బతీస్తుందనేది ఈ ఉదంతం నిరూపిస్తోంది. ఒకవేళ భద్రతే కారణమైతే పగడ్బందీ సెక్యూరిటీ అరెంజ్‌మెంట్స్ చేసుకుని పెళ్లి జరిపించే అవకాశాలు ఉన్నప్పటికీ.. అంతగా భీష్మించుకుని కూర్చోవడం వల్ల వైఎస్సార్ అభిమానుల్లో సైతం జగన్ పట్ల తీవ్ర నైతిక అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ బెంగళూరు ప్యాలెస్ వివాదం కేవలం ఒక ఇల్లు లేదా కళ్యాణ వేదికకు పరిమితమైన సమస్య కాదు. వైఎస్ కుటుంబంలో ఏర్పడిన ఆస్తులు, రాజకీయ వారసత్వ పోరు క్లైమాక్స్‌కు చేరిందనడానికి ఇది స్పష్టమైన సంకేతం. సలహాదారుల లోపమో లేక సొంత పట్టుదలో కానీ, ఈ వివాదంలో జగన్ తన ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసుకుంటుంటే.. షర్మిల మాత్రం బాధితురాలిగా ప్రజా సానుభూతిని కూడగట్టుకోవడంలో ముందంజలో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆస్తుల రగడ కోర్టుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, వైఎస్సార్‌సీపీపై ఎలాంటి రాజకీయ ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

రాజకీయాల్లో బంధువులు... వేర్వేరు పార్టీల్లో కుటుంబసభ్యులు

విజయవాడ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సమరం రక్త సంబంధీకులు, బంధువుల మధ్య హోరాహోరీ పోరుగా రూపాంతరం చెందింది. రాజకీయ సమీకరణాలు, రిజర్వేషన్ల కేటాయింపుల పుణ్యమాని ఒకే కుటుంబానికి చెందిన వారు వేర్వేరు జెండాలు పట్టుకుని ఒకరిపై ఒకరు పోటీకి సిద్ధమవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎన్నికల వేళ పల్లెల్లో నెలకొన్న ఈ విచిత్రమైన వాతావరణం ఓటర్లతో పాటు స్థానికంగా హాట్ టాపిక్ అవుతోంది. మహిళా రిజర్వేషన్ అయిన చోట భార్యాభర్తలు కలిసి పోటీ చేస్తుంటే, మరికొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి ఒకే స్థానానికి పోటీపడుతూ పదవి తమ గుమ్మం దాటకుండా చూపుకుంటున్నారని వ్యాఖ్యా నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి స్థానాలు పదుల సంఖ్య లో ఉన్నట్లు చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలోని కలివరం ఎంపీటీసీ స్థానానికి ఒకే కుటుం బానికి చెందిన తోడికోడళ్లు బుద్దేపు లక్ష్మి (తెలుగుదేశం పార్టీ), బుద్దేపు కూరమ్మ (వైఎస్సార్సీపీ) నామినేషన్లు దాఖలు చేశారు. ఒకప్పుడు ఇదే స్థానం కోసం అన్నదమ్ములు తలపడగా, ఇప్పుడు మహిళలకు రిజర్వు చేయడంతో తమ భార్యలను రణరంగంలోకి దించారని చెబుతున్నారు. ఇదే రీతిలో నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని మొగళ్లూరు ఎంపీటీసీ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. ఈ స్థానం కోసం తోడికోడళ్లు అయిన కూకట్ల శంకరమ్మ (టీడీపీ), కూకట్ల ఉష (వైఎస్సార్సీపీ) సర్వశక్తులు ఒడ్డుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డులు ఎంపీటీసీ స్థానాల విభజన తీరు కుటుంబాల మధ్య రాజకీయ విభేదాలకు ఆజ్యం పోసింది. ఉమ్మడి కుటుంబాల్లో కలిసిమెలిసి ఉండే సొంత అన్నదమ్ములు, బావబావమరుదులు సైతం వేర్వేరు పార్టీల కండువాలు కప్పుకుని బరిలో నిలుస్తున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ఎవరి పార్టీ వ్యూహాల్లో వారు బిజీగా ఉంటూ, బహిరంగ ప్రచారంలో ఒకరిపై ఒకరు విమర్శలు సంధించుకుంటున్న దృశ్యాలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇక కాకినాడ జిల్లా రౌతులపూడిలో అయితే ఒకే కుటుంబం నుంచి భార్యాభర్తలు పైలా అశోక్, సౌజన్యలు వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తుండగా, అదే కుటుంబానికి చెందిన లోవ కళ్యాణి (సౌజన్య ఆడపడుచు వరుస) జెడ్పీటీసీ స్థానానికి బరిలో నిలిచి వినూత్న రాజకీయం నడిపిస్తున్నారు. మరోవైపు ఉమ్మడి గోదావరి జిల్లాలోని కడియం మండలంలో ఎంపీపీ పోరు రాజకీయంగా పీక్స్‌కి చేరింది. ఇక్కడ ఎంపీపీ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రముఖ నర్సరీ రైతులు తమ సకుటుంబంగా ఎన్నికల బరిలోకి దిగారు. కూటమి తర ఫున బోడపాటి గోపాలకృష్ణ భార్య పుణ్యవతి, వైసీపీ తరఫున తాడాల విష్ణు చక్రవర్తి భార్య రాజరాజేశ్వరి ఈ పదవి కోసం పోటీపడుతున్నారు. కేవలం భార్యలే కాకుండా, ఆ భర్తలు కూడా వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేస్తుండటంతో ఈ కడియపులంక రాజకీయం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. గ్రామాల్లో సొంత వాళ్ల పంచాయితీ నడుస్తుండటంతో ఓటర్లు డైలమాలో పడుతున్నారని చెబుతున్నారు. బంధుత్వానికి పెద్దపీఠ వేసి ఎవరికో ఒకరికి ఓటేయాలా? లేక తాము నమ్మిన పార్టీ సిద్ధాంతాలు, అభ్యర్థుల సమర్థతను బట్టి తీర్పునివ్వాలా? అని తేల్చుకోలేక తలలు పట్టుకుంటున్నారని అంటున్నారు. ఎన్నికల పోరు ముగిసి, ఫలితాలు వెలువడిన తర్వాత గెలుపు ఓటముల ప్రభావం ఈ కుటుంబాల బాంధవ్యాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

-మొదటిపేజీ తరువాయి

హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను డీజీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు.


సీసీ కెమెరాలు.. వెబ్‌కాస్టింగ్

పోలింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘా, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పునేఠా చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిపై వివరాలు వెల్లడిస్తామని, ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం

ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం పారితోషికాన్ని పెంచింది. విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే అందించే పరిహారంలోనూ మార్పులు చేసింది. కేటగిరీల వారీగా గతంలో ఉన్న పారితోషికాలను సవరిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ జీవో నంబర్లు 1345, 1346 జారీ చేశారు. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అదనపు ఆర్థిక ప్రయోజనం కలగనుంది.ఃఃః

- శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో
రెడ్డి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు..





కలియుగం దైవం వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి..

ఏలూరు నగర కూటమి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు ఆకాంక్ష..

ఏలూరు, అక్టోబర్ 31:- ఏలూరు రామచంద్ర రావు పేటలో కొలువై ఉన్న కలియుగం దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శనివారం నగర మేయర్ కూటమి అభ్యర్థి, ఏలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు. దర్శించుకుని,వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వెంకన్న స్వామి దర్శనానికి వచ్చిన రెడ్డి అప్పలనాయుడు. ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి నేతృత్వంలో ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం వెంకన్న సన్నిధిలో రెడ్డి అప్పలనాయుడు. వేద పండితులు ఆశీర్వచనం అందజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగియడంతో ఈరోజు కలియుగం దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సస్యశ్యామలంగా పాలించాలని ఆశయంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్న సంకల్పంతో పూజలు నిర్వహించామన్నారు. ఆ వెంకన్న స్వామి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి సౌభాగ్యం కలగాలని రెడ్డి అప్పలనాయుడు ఆకాంక్షించారు. నవంబర్ 1వ తేదీన జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు నగర మేయర్ అభ్యర్థిగా తనతో పాటు 62 డివిజన్ లోను కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీ తో ఘన విజయం సాధించాలని ఆయన ప్రార్థించారు.. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు బొత్స మధు గోక నెహ్రూ శర్మా 16వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి మారం హనుమంతరావు (అను)41 వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి పిల్లారిశెట్టి సంధ్య, సురేష్ 39 వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి ఆర్ఎన్ఆర్ నాగేశ్వర్రావు జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్ అల్లుసాయి చరణ్, జనసేన రవి, మరియు కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

హిందూ సమాజం మేల్కొనాలి!

హిందువుల న్యాయమైన డిమాండ్లపై రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలి!

అమరావతి అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హిందూ సమాజం నుంచి రాజకీయ పార్టీలకు సూటి ప్రశ్నలు -- ఓట్లు మాత్రమే కాదు, హిందువుల మనోభావాలు, ధార్మిక హక్కులు, దేవాలయాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి!హిందువుల ఓట్లు కావాలి... మరి హిందువుల మనోభావాలకు గౌరవం ఎందుకు ఉండకూడదు?
ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ప్రజల విశ్వాసాన్ని చూరగొనే మరో అవకాశం. ఈ ఎన్నికలు కేవలం రహదారులు, తాగునీరు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాలకే పరిమితం కాకూడదు. గ్రామాలు, పట్టణాల్లోని సామాజిక, సాంస్కృతిక, ధార్మిక సమస్యలపై కూడా రాజకీయ పార్టీలు తమ విధానాలను స్పష్టం చేయాలి.హిందూ సమాజం ఈ దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వంలో కీలక భాగం. అయినప్పటికీ, కొన్ని రాజకీయ పార్టీలు హిందువుల మద్దతును సహజంగా లభించే శాశ్వత ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో హిందువుల ఓట్లు కోరుతూ, వారి ధార్మిక సమస్యలు, దేవాలయాల పరిరక్షణ, సంప్రదాయాలు, న్యాయమైన డిమాండ్ల విషయంలో మౌనం వహించడం ఎంతవరకు సమంజసం?హిందువుల మద్దతు ఎవరికీ శాశ్వత రాజకీయ హక్కు కాదు. అది ప్రజల విశ్వాసం, అభ్యర్థుల పనితీరు, రాజకీయ పార్టీల విధానాల ఆధారంగా లభించాలి.బుజ్జగింపు రాజకీయాలా? రాజ్యాంగబద్ధమైన సమాన న్యాయమా?ప్రజాస్వామ్యంలో ప్రతి మతానికి సమాన గౌరవం, ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉండాలి. ఏ మతానికీ అన్యాయం జరగకూడదు. అదే సమయంలో ఏ మతానికీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించకూడదు.మతపరమైన బుజ్జగింపుల కారణంగా చట్టపాలనలో పక్షపాతం ఏర్పడుతోందనే భావన ప్రజల్లో కలగడం కూడా ఆందోళనకరమే.మతం, కులం, రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా చట్టం అందరికీ సమానంగా వర్తించాలి.ధార్మిక ఊరేగింపులు, పండుగలు, ఉత్సవాల నిర్వహణలో ఒకే విధమైన నిబంధనలు పాటించాలి.మతపరమైన ఉద్రిక్తతలు, శాంతిభద్రతల ఉల్లంఘనలపై రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి.పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి.బుజ్జగింపు రాజకీయాల కోసం చట్టపాలన బలహీనపడకూడదు. ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం సామాజిక శాంతి, ప్రజల మధ్య విశ్వాసం దెబ్బతినకూడదు.
దేవాలయాల పరిరక్షణపై రాజకీయ పార్టీల వైఖరి ఏమిటి?హిందూ సమాజానికి దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావు. అవి మన సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక జీవనం, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు.అందువల్ల రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థల అభ్యర్థులు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి:దేవాలయ భూములు, ఆస్తుల ఆక్రమణలను అరికట్టడానికి ఏం చేస్తారు?దేవాలయాల ఆదాయాలు పారదర్శకంగా వినియోగించబడేలా చర్యలు తీసుకుంటారా?దేవాలయాల నిర్వహణలో స్థానిక భక్తులకు తగిన భాగస్వామ్యం కల్పిస్తారా?
గ్రామీణ, పట్టణ దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తారా?
హిందూ ధార్మిక సంప్రదాయాలు, పండుగలు, ఊరేగింపుల నిర్వహణకు సమాన హక్కులు కల్పిస్తారా?
దేవాలయాల్లో కులవివక్షకు తావులేకుండా అన్ని వర్గాలకు సమాన భాగస్వామ్యం కల్పిస్తారా?ఇవి ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్లు కావు. ఇవి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, సమానత్వం, ధార్మిక హక్కుల పరిరక్షణకు సంబంధించిన న్యాయమైన ప్రశ్నలు.
స్థానిక సంస్థల ఎన్నికలు -- అభ్యర్థుల నిబద్ధతకు పరీక్ష!
సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ అభ్యర్థులు కేవలం అభివృద్ధి హామీలతోనే సరిపెట్టుకోకూడదు. తమ పరిధిలోని దేవాలయాల సమస్యలు, ధార్మిక కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాలు, సామాజిక సమరసత, ప్రజా ఆస్తుల పరిరక్షణ, చట్టపాలనపై కూడా తమ కార్యాచరణను వెల్లడించాలి.ప్రతి ఓటరు తన అభ్యర్థిని ప్రశ్నించాలి:మా ప్రాంతంలోని దేవాలయాల సమస్యలపై మీ వైఖరి ఏమిటి?దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు మీరు ఏం చేస్తారు?అన్ని మతాల ధార్మిక కార్యక్రమాలకు సమాన గౌరవం కల్పిస్తారా?చట్టం అమలులో రాజకీయ లేదా మతపరమైన ఒత్తిళ్లకు లొంగకుండా వ్యవహరిస్తారా?కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తారా?
హిందూ సమాజం ఐక్యత -- కాలం కోరుతున్న అవసరం!
హిందూ సమాజం కులం, ప్రాంతం, భాష, రాజకీయ పార్టీల పేరుతో విడిపోతే తన సమస్యలపై సమిష్టిగా స్పందించే శక్తిని కోల్పోతుంది. దేవాలయాల పరిరక్షణ, ధార్మిక సంప్రదాయాలు, సామాజిక సమరసత, అన్ని వర్గాల భాగస్వామ్యం వంటి అంశాలపై ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉంది.
ముఖ్యంగా అణగారిన, వెనుకబడిన వర్గాల హిందువులకు దేవాలయాలు, ధార్మిక కార్యక్రమాల్లో సమాన గౌరవం, భాగస్వామ్యం కల్పించాలి. కులవివక్షకు తావులేకుండా సామాజిక సమరసతను ఆచరణలో చూపాలి.హిందూ ఐక్యత అంటే ఇతర మతాల పట్ల వ్యతిరేకత కాదు. ఇతర మతాల హక్కులను గౌరవిస్తూనే హిందువుల ధార్మిక హక్కులు, విశ్వాసాలు, సంప్రదాయాలకు కూడా సమాన గౌరవం కోరడం.
ఓటు -- రాజకీయ పార్టీలకు ప్రజలు ఇచ్చే తీర్పు!

ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను మాత్రమే కాకుండా, అభ్యర్థుల గత పనితీరు, నిజాయితీ, ప్రజాసేవ, సామాజిక బాధ్యత, అన్ని వర్గాల పట్ల సమాన గౌరవం వంటి అంశాలను పరిశీలించాలి.కేవలం పార్టీ గుర్తు, కుల సమీకరణం, వ్యక్తిగత పరిచయాల ఆధారంగా కాకుండా, ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, రాజ్యాంగ విలువలు, ధార్మిక హక్కుల పట్ల అభ్యర్థుల నిబద్ధతను పరిగణనలోకి తీసుకోవాలి.రాజకీయ పార్టీలు కూడా హిందూ సమాజాన్ని ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుచేసుకునే ధోరణికి స్వస్తి పలకాలి.
హిందువుల న్యాయమైన డిమాండ్లపై తమ విధానాలను బహిరంగంగా ప్రకటించాలి.రాజకీయ పార్టీలకు హిందూ సమాజం సూటి ప్రశ్న!హిందువుల ఓట్లు కావాలి... కానీ హిందువుల సమస్యలపై మాట్లాడటానికి ఎందుకు వెనుకాడుతున్నారు?
హిందువుల మద్దతు కోరే ప్రతి రాజకీయ పార్టీ వారి మనోభావాలు, ధార్మిక హక్కులు, దేవాలయాల పరిరక్షణ, సంప్రదాయాల పట్ల తన వైఖరిని స్పష్టం చేయాలి. ఎన్నికల హామీలకు బదులుగా స్పష్టమైన విధానాలు ప్రకటించాలి. మాటలకు బదులుగా కార్యాచరణ చూపాలి.ఇది ఏ మతానికీ, ఏ వర్గానికీ వ్యతిరేకంగా చేసే ప్రచారం కాదు. ఇతరుల హక్కులను గౌరవిస్తూనే హిందూ సమాజానికి కూడా సమాన గౌరవం, సమాన న్యాయం లభించాలనే ప్రజాస్వామ్య డిమాండ్.
హిందూ సమాజం ఇక మౌన ప్రేక్షకుడిగా ఉండకూడదు. తన హక్కుల గురించి ప్రశ్నించాలి. రాజకీయ పార్టీల నుంచి సమాధానాలు కోరాలి. ప్రజాస్వామ్యబద్ధంగా, ఐక్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలి.
హిందూ సమాజం మేల్కొనాలి!
హక్కులపై ప్రశ్నించాలి -- రాజకీయ పార్టీల నుంచి సమాధానాలు కోరాలి -- ఐక్యంగా నిలబడాలి!
ధార్మిక హక్కుల పరిరక్షణ,దేవాలయాల సంరక్షణ సామాజిక సమరసతచట్టపాలన -- సమాన న్యాయం జాతీయ సమైక్యత,వందేమాతరం!

కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా గొల్లపల్లి అమూల్య ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

మామిడికుదురు అక్టోబర్ 31(మీ వార్త విలేఖరి)
మామిడికుదురు మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా గొల్లపల్లి అమూల్య ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈశాన్య దిశ నుంచి ప్రచారం ప్రారంభించాలనే ఉద్దేశంతో మండలంలోని పాశర్లపూడి లంక గ్రామం నుంచి ఈరోజు కూటమి తరఫున ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాశర్లపూడి లంక ఎంపీటీసీ అభ్యర్థి, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ సారధ్యంలో ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లు తరలింపు



జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి): నేడు పట్టణ మున్సిపాలిటీ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలో ఎన్నికల సందడి మొదలైంది. జంగారెడ్డిగూడెం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బ్యాలెట్ బాక్సులతో కూడిన బస్సులు పోలీసు ఎస్కార్ట్ తో 64 పోలింగ్ బూత్లకు బయలుదేరాయి. ప్రతి బూత్ కు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, సిబ్బందిని పంపించడంతో అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 400 మందితో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నేటి ఉదయం 7 గంటల నుంచి 64 బూత్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులకు తక్షణ సహాయం అందించాలి



జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) అర్నబ్ తుఫాను కారణంగా ఇల్లులు కూలిపోయిన రైతులకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు, 25 కేజీలు బియ్యం, నూనెలు, పప్పులు నిత్యవసర వస్తువులు ఉచితంగా అందించి గ్రామీణ హౌసింగ్ స్కీమ్ పథకం కింద ఇల్లు మంజూరు చేసి ఇల్లు పూర్తి చేసి ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగిన ధర్మన పడాల్ గేమ్మిలి సిపిఎం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గబ్బిడి శాంతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గేమ్మిలి పంచాయతీ ఊడపాలెం గ్రామంలో గ్రామంలో లువ్వుబు నారాయణదొర అనే గిరిజనుడు ఇల్లు కూలిపోవడంతో సందర్శించిన అనంతరం
ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగిన ధర్మన్న పడాల్ సిపిఎం పార్టీ గేమ్మిలి ఎంపీటీసీ అభ్యర్థి గబ్బిడి శాంతి మాట్లాడుతూ. అర్నబ్ తుఫాన్ కారణంగా మండలంలో కూలిపోయిన ఇళ్లకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు, 25 కేజీలుబియ్యం ,పప్పులు, నూనె నిత్యవసర వస్తువులు. తక్షణమే అందించి గ్రామీణ హౌసింగ్ స్కీమ్ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేసి, ఇల్లు పూర్తి చేసి ఇవ్వాలని ,సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లువ్వుబు రాజన్న దొర ,సీతారాం, బురిడీ అప్పారావు ,సిపిఎం పార్టీ నాయకులు వనుగు సన్యాసి దొర ,గబ్బాడి ఈశ్వరరావు, సలుగు సత్తిబాబు, సాగిన రవణ పడాల్, గణపతి ,భూషణ్ ,తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉప్పాల రాము..

గూడూరు జడ్పీటీసీ అభ్యర్థిగా దివంగత నేత జక్కా అర్జున భాస్కర్ రావు సతీమణి జక్క శాంత కుమారి ప్రచారం



గూడూరు అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి) ఎంపీపీ అభ్యర్థి వేముల సురేష్ రంగబాబు విజయాన్ని ఆకాంక్షిస్తూ పెడన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం తెలియజేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న జక్క శాంత కుమారి, వేముల సురేష్ రంగబాబు కు తమ అమూల్యమైన రెండు ఓట్లలను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు...

?సాంస్కృతిక, కళా, సేవా, ఆధ్యాత్మిక మరియు విద్యాది రంగాలకు విశేష సేవలందిస్తున్న గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపకులు.





మదుపల్లి మోహన గుప్త 82వ జన్మదిన వేడుకలు మరియు ఆత్మీయ సన్మాన కార్యక్రమం అక్టోబర్ 31 శనివారం ఏలూరులోని వై.ఎం.హెచ్.ఏ. ఏ.సి. హాలులో ఘనంగా నిర్వహించబడింది.
?హిందూ యువజన సంఘం (వై.ఎం.హెచ్.ఏ.), ఏలూరు మరియు వివిధ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో 49 సంస్థల ప్రతినిధులు, వేద పండితులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమతి ఉ మదుపల్లి మోహన గుప్త మల్లేశ్వరి దంపతులను వేదమంత్రోచ్చరణల నడుమ ఘనంగా సత్కరించారు. కళారత్న కె.వి. సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ?ఏలూరు శ్రీ కాంచీ కామకోటి స్మార్త వేద పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం, పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సత్కార కార్యక్రమంలో ఎం.ఎం. గుప్తా మల్లీశ్వరి దంపతులను ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ పండితులచే వేద ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ, మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ, డాక్టర్ వి.వి. బాలకృష్ణారావు, లునాని బ్రదర్స్ తదితరులు మాట్లాడుతూ గుప్త దంపతుల సేవా గుణాన్ని, సమాజ హితానికి వారు అందిస్తున్న దాన వితరణలను కొనియాడారు. భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ/పద్మ విభూషణ్ అవార్డును గుప్తా. సేవ వితరణ గుర్తించి అందచేయాలని అభిలాషించారు. డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు గుప్తా. సేవ నిరతిని గూర్చి సభకు పరిచయం చేశారు.

జోరు అందుకున్న జెడ్పీటీసీ అభ్యర్థి మహేశ్వరి ప్రచారం





వాగులు వంకలు దాటుకుంటూ మారుమూల ప్రాంతాల్లో విస్తృత ప్రచారం

జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) జి మాడుగుల మండలంలో గెమ్మిలి పంచాయతీ లో వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి ఐసారం మహేశ్వరి విస్తృత ప్రచారం చేపట్టారు. మారుమూల ప్రాంతాలలో సైతం జెడ్పిటిసి అభ్యర్థి మహేశ్వరికి బ్రహ్మరథం పడుతూ వెళ్ళిన ప్రతిచోట ఆమెను ఎంతో అప్యాయంగా పలకరిస్తూ స్వయంగా గ్రామస్తులు వైసిపి నీ గెలిపించి జడ్పిటిసి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారనీ, ప్రజలే వైఎస్ఆర్సిపి తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారని జి మాడుగుల మండల జడ్పిటిసి అభ్యర్థిని మహేశ్వరి తెలిపారు.. శనివారం నాడు మండల నాయకులు తో కలిసి మారుమూల ప్రాంతమైన గెమ్మిలి పంచాయతీ లో మారుమూల రహదారి లేని గ్రామాల్లో గెడ్డలు దాటుకుంటూ కాలినడకన వెళ్లి జెడ్పీటీసీ అభ్యర్థి గా నన్ను గెలిపించాలని అక్కడ ఓటర్లు ను ఆమె వేడుకొన్నారు.గెమ్మిలి పంచాయతీ లోని గెమ్మిలి కొత్తూరు, ఊడ పాలెం, బలమానుశంక, ఒరుగుల పాలెం, గెమ్మిలి పంచాయితీ కేంద్రాలలో ప్రచారం నిర్వహించి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వల్ల ఎన్నో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ బలపరిచిన జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఈ మారుమూల ప్రాంతాలకు రావాలంటే కాలినడకే శరణ్యం అని , జడ్పిటిసి అభ్యర్థిగా గెలిపిస్తే మారుమూల ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించడంతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. మరలా వైసీపీని గెలిపిస్తే మండలంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జడ్పిటిసి భర్త మాజీ సర్పంచ్ హనుమంతరావు మాట్లాడుతూ మన ప్రభుత్వంలో ఏవైతే పెండింగ్ పనులు ఉన్నాయో జడ్పీ నిధుల నుంచి పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ 5వ తేదీ న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జడ్పిటిసి,, ఎంపీటీసీ అభ్యర్థిలను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల ఎంపీటీసీ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అచ్చయ్యను గెలిపించుకుందాం.. మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం.

యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి ఏరిక్షన్ బాబు.

పుల్లల చెరువు, అక్టోబర్ 31, (మీ వార్త) పుల్లల చెరువు మండల జడ్పిటీసి జనసేన అభ్యర్థి కోటారి. అచ్చయ్య ను గెలిపించుకొని మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి. ఏరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని మర్రివేముల, అక్కపాలెం, శతకోడు,ఎర్రబాలెం, ముటుకుల గ్రామాలలో జడ్పి టీసి కూటమి అభ్యర్థి కోటారి. అచ్చయ్య కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ,రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమైందాన్నారు. పెద, యి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కూటంమి ప్రభుత్వం కృషిచేస్తుందాన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందాన్నారు.జడ్పిటి సి అభ్యర్థి కోటారి. అచ్చయ్యను గెలిపించుకొన్నాట్లయితే మన మండలాన్ని అభివృద్ధి
ేసుకోవచ్చునన్నారు.వెలుగొండ ప్రాజెక్ట్ ను ప్రారంభించి నీటిని వదలిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందాన్నారు. జడ్పి టీసి అభ్యర్థి అచ్చయ్య పేదవాడని, సొంత ఇల్లుకూడా లేదని, అలాంటివారికే పేదల కష్టాలు తెలుసని అచ్చయ్యను గెలిపిస్తే మండల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం జరుతుందని ఆయన అన్నారు. అభ్యర్థి అచ్చయ్య ను ఓటర్లు ఆదరించాలన్నారు. ఈ నెల ఐదవ తేదిన జరిగే జడ్పి టీసి ఎన్నికలలో గ్లాస్ గుర్తు పై ఓట్లేసి కోటారి. అచ్చయ్యను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూట మి అభ్యర్థి కోటారి. అచ్చయ్య, టిడిపి మండల కన్వీనర్ పొట్ల. గోవిందు, టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల. కోటయ్య, శనగా. నారాయణరెడ్డి, బోగోలు. వెంకట సుబ్బారెడ్డి, గజ్వల్లి. భాస్కరరావు, ఉప్పల. హనుమంతరావు,జనసేన నాయకులు పసుపులేటి. వెంకటేశ్వర్లు (స్టూడియో బుజ్జి), ఆంజనేయులు,శెట్టి. పెద్దయ్య, వివిధ గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి పట్టం కట్టండి

ఏపీ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి

పెంటపాడు అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి) కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి అని ఏపీ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వల్ల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. రావిపాడులో కూటమి బలపరిచిన (టీడీపీ) ఎంపీటీసీ అభ్యర్థిని ములగాల ప్రసన్నకుమారి కూటమి నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి హాజరయ్యారు. ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి చెందిన వారికి ఓటు వేసి గ్రామాభివృద్ధి కొరకు పాటుపడాలన్నారు. రావిపాడు ఎంపీటీసీ అభ్యర్థినిగా ములగాల ప్రసన్నకుమారి కి సైకిల్ గుర్తుపై, పెంటపాడు మండలం జడ్పిటిసి అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ కు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఎంపీటీసీ అభ్యర్థిని ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ సహకారంతో గ్రామాభివృద్ధిని మరింత మెరుగుపరుస్తామన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అంతేకాక గ్రామంలోని పలు సమస్యలను తీర్చేందుకు తను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల సుబ్రహ్మణ్యం, ఐతం శ్రీనివాస్, ములగాల శివకేశవ, ద్వారబంధం సురేష్, నలగంటి శివకృష్ణ, మాదాసు శ్రీనివాస్, కైగాల గణపతి తదితరులు పాల్గొన్నారు.



నేడే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) రానున్న సార్వత్రిక ఎన్నికలైనా ఎంపీటీసీ, జడ్పిటిసి. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది, తమ యొక్క ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విద్యాసాగర్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ, తేదీ. 1- 11- 2026 ఆదివారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఈ పోస్టల్ బ్యాలెట్ స్వీకార కేంద్రంలో సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోదలచిన అర్హులైన, ఎన్నికల సిబ్బంది తమ యొక్క సంబంధిత గుర్తింపు పత్రాలు ,మరియు ఎన్నికల విధులకు సంబంధించి అవసరమైన పత్రాలతో, 1-11-2026 ఆదివారం ఉదయం 7:00 నుంచి సాయంత్రం 5:00 గంటలలోపు, తమ యొక్క పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో నియమించబడిన, సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలు, మరియు మార్గదర్శకాల ప్రకారము పోస్టలు బ్యాలెట్ స్వీకార కేంద్రం . సజావుగా నిర్వహించడంతోపాటు, అర్హులైన ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించవలసినదిగా అధికారులకు ఆదేశించారు..

ప్రజా సమస్య కోసం నిరంతరం పోరాడతా



ఎంపీటీసీ అభ్యర్థిని ములగాల రత్నమాల మండలం లోని రావిపాడు గ్రామ ప్రజల సమస్యల కొరకు నిరంతరం పోరాడుతూనే ఉంటానని రావిపాడు ఎంపీటీసీ అభ్యర్థిని ములగాల రత్నమాల అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తనను రావిపాడు ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామ ప్రజల సమస్యలను తీర్చేందుకు నిరంతరం వారికి అండగా ఉంటూ, వారి పక్షాన పోరాడుతానని ఆమె తెలిపారు. తన గ్రామంలో త్రాగునీటి సమస్య ఇబ్బందిగా ఉందని దానిని అధిగమించేందుకు కృషి చేస్తానన్నారు. జగనన్న ఆశయ సాధన కొరకు, వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు బలపరిచిన అభ్యర్థిగా తాను రావిపాడు ఎంపీటీసీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్నానని రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు.

పెద్దసీతనపల్లి సెగ్మెంట్‌లో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం

చిన్నసీతనపల్లి, తిమ్మిరిగూడెం,రామన్న పాలెం,నర్సింగ్‌పేట గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం





చింతూరు, అక్టోబర్ 31: చింతూరు మండలం పెద్దసీతనపల్లి సెగ్మెంట్ పరిధిలోని చిన్నసీతనపల్లి, రామన్న పాలెం,తిమ్మిరిగూడెం, నర్సింగ్‌పేట గ్రామాల్లో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. తెలుగుదేశం, జనసేన నాయకులు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు.చింతూరు మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి తీగల కవిత,పెద్దసీతనపల్లి ఎంపీటీసీ కూటమి అభ్యర్థి శీలం తమ్మయ్యకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అభ్యర్థుల విజయానికి కృషి చేస్తూ ఓటర్లను కలిసి తమ అభ్యర్థుల గురించి వివరిస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జల్లి మల్లయ్య, జనసేన నాయకులు కొత్తపల్లి దుర్గాప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కవరం శివారులో భారీగా పశువుల అక్రమ రవాణా కలకలం!

పందలాది ఆవుల తరలింపు.. ఎనిమిది పశువులు మృతి చెందినట్లు సమాచారం





చింతూరు, అక్టోబర్ 31, మీ వార్త ప్రతినిధి: పోలవరం జిల్లా చింతూరు మండలం చదలవాడ పంచాయతీ లక్కవరం గ్రామ శివారులో శనివారం సాయంత్రం పశువుల అక్రమ రవాణా వ్యవహారం కలకలం రేపింది.గ్రామ శివారులో వందలాది ఆవులను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో సుమారు ఎనిమిది పశువులు మృతి చెందినట్లు సమాచారం.పశువులను తరలించేందుకు టీ జి 06టీ 3777 నంబర్ గల లారీతో వచ్చిన ఇద్దరు వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజకీయ నాయకులను గమనించి అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో గ్రామానికి చెందిన ఓ స్థానిక వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత కొన్ని నెలలుగా పెద్ద సంఖ్యలో పశువుల తరలింపు వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని,పశువులను తరలించేందుకు ఉపయోగించిన లారీని సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.మూగజీవాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి,పశువుల సంరక్షణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గోస్తని దాటాలంటే ప్రాణాలు పణంగా పెట్టాల్సిందే.!





స్వాతంత్ర్యం వచ్చి 78 వసంతాలు గడిచినా,మారని గిరిజన బ్రతుకులు.

కాశీపట్నం పంచాయితీ సీతంపేట గ్రామస్తుల కన్నీటి వ్యథ.

రోడ్డు,బ్రిడ్జి లేక నరకయాతన పడుతున్న గర్భిణీలు, రోగులు.

అనంతగిరి,అక్టోబర్ 31 (మీ వార్త) దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 వసంతాలు గడిచినా,డిజిటల్ యుగంలో దూసుకుపోతున్నామంటున్నా..ఆ ఊరి ప్రజల పాలిట మాత్రం కాలం ఇప్పటికీ గిరిజన పల్లెల్లోనే ఆగిపోయింది.అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం,కాశీపట్నం పంచాయితీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం సీతంపేట. ఇక్కడి ప్రజల కష్టాలు,కన్నీళ్లు వింటే ఎవరి గుండైనా ద్రవించక మానదు.కనీస మౌలిక వసతులకు నోచుకోక,బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన దీన స్థితిలో ఈ గ్రామం కొట్టుమిట్టాడుతోంది.

నది దాటలేక.. ప్రాణాలు నిలవక..

ఈ గ్రామానికి వెళ్ళాలన్నా,ఇక్కడి వారు బయట ప్రపంచానికి రావాలన్నా మధ్యలో ప్రవహించే 'గోస్తని' నదే పెద్ద అడ్డంకి.ఈ నదిపై బ్రిడ్జి లేకపోవడంతో గ్రామస్తులు ప్రతిరోజూ తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని నదిని దాటాల్సి వస్తోంది.ముఖ్యంగా వర్షాకాలంలో నది ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు ఈ గ్రామం పూర్తిగా ఒక వివిక్త ద్వీపంగా మారిపోతుంది.

డోలీలే దిక్కు..గర్భిణీల ఆర్తనాదాలు

గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించినా,లేదా ఏ గర్భిణీ స్త్రీకి ప్రసవ వేదన మొదలైనా వారి పరిస్థితి వర్ణనాతీతం.ఆసుపత్రికి తీసుకెళ్లడానికి కనీసం ఒక ఆంబులెన్స్ వచ్చేందుకు సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో గ్రామస్తులంతా కలిసి రోగిని లేదా గర్భిణీని ఒక గుడ్డలో వేసి,కర్రలకు కట్టి 'డోలీ' రూపంలో మోసుకుంటూ మైళ్ల దూరం నడవాల్సి వస్తోంది. ఉధృతంగా ప్రవహించే గోస్తని నదిలో మోకాళ్లోతు, కొన్నిసార్లు నడుములోతు నీటిలో ఆ డోలీని మోసుకుంటూ దాటించే దృశ్యాలు చూస్తే గుండె తరుక్కుపోతుంది.సమయానికి వైద్యం అందక ఎందరో గర్భిణీలు దారిలోనే ప్రాణాలు వదిలిన ఉదంతాలు,పురిట్లోనే ప్రాణాలు పోయిన శిశువుల విషాదాలు ఈ పల్లెలో నిత్యకృత్యమయ్యాయి.

పాలకులకు, అధికారులకు గ్రామస్తుల ఆవేదన

"మాకు ఓట్లు వేసే హక్కు ఉంది కానీ,బతికే హక్కు లేదా? మా పిల్లలు చదువుకోవాలన్నా, కడుపుతో ఉన్న మా ఆడబిడ్డలు క్షేమంగా ఆసుపత్రికి వెళ్లాలన్నా కనీసం ఒక రోడ్డు,నదిపై ఒక వంతెన నిర్మించలేరా?" అని గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.అలాగే అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందించి, యుద్ధప్రాతిపదికన సీతంపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం మరియు గోస్తని నదిపై వంతెన నిర్మించి తమ ప్రాణాలను కాపాడాలని ఈ మారుమూల గిరిజనులు చేతులు జోడించి ప్రార్థిస్తున్నారు.

ఆర్నాబ్ తుఫాను నష్టాల పరిశీలనకు కేంద్ర బృందం

రైతులకు పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తాం:

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అంబాజీపేట అక్టోబర్ 31(మీ వార్త విలేఖరి) గంగలకుర్రు గ్రామంలో ఆర్నాబ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందంతో కలిసి పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ శ్రీ మహేష్ కుమార్ రావిరాల గారు పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో పి.గన్నవరం నియోజకవర్గంలో వరి, అరటి, కొబ్బరి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారని కేంద్ర బృందానికి వివరించారు. తుఫాను కారణంగా నియోజకవర్గంలో జరిగిన పంట నష్టాల విషయాన్ని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో నష్టాలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందానికి కూడా రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను, పంట నష్టాల తీవ్రతను సమగ్రంగా వివరించినట్లు పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా అన్ని విధాలా కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ రైతులకు భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


వేలేరుపాడులో అభ్యర్థులను అన్యాయంగా తొలగించారు.. పోటీ కొనసాగిస్తాం!

వేలేరుపాడు మండలంలో ఎన్నికల అధికారుల తీరుపై సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ, వైసీపీ నేతల **ఆగ్రహంమేడేపల్లి:** కొన్ని పార్టీల నాయకులు చేసిన ఫిర్యాదులు, అధికారులపై తెచ్చిన ఒత్తిళ్ల కారణంగానే తమ పార్టీ అభ్యర్థులను అన్యాయంగా మాస్‌లైన్ ప్రజాపంథ, వైసీపీ నాయకులు ఆరోపించారు. మేడేపల్లిలో శనివారం అభ్యర్థులు, పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మేడేపల్లి, నార్లవరం, రామవరం స్థానాల నుంచి పోటీ చేస్తున్న చిచ్చుడి జ్యోతి, కరటం రత్తమ్మ, కారం కావ్యలను కుట్రపూరితంగా ఎన్నికల బరి నుంచి తప్పించారని మండిపడ్డారు. ఈ నెల 27న స్క్రూటినీ నిర్వహించి అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించడంతో పాటు ప్రచారానికి, మైక్‌ల వినియోగానికి అనుమతులు ఇచ్చారని, దీంతో రెండు రోజుల పాటు ప్రచారం కూడా నిర్వహించామని తెలిపారు. ఈ నెల 29న కొన్ని పార్టీల నాయకులు ఫిర్యాదు చేయడం, అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో 30వ తేదీన నోటీసు బోర్డులో 27వ తేదీనే అభ్యర్థులను తొలగించినట్లు ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికారుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ వ్యవహారానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ అభ్యర్థులు ప్రచారాన్ని కొనసాగిస్తారని, ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా నాయకులు ఎస్కే గౌస్, సిరికొండ రామారావు, గడ్డ ముత్యాలరావు, వైసీపీ మండల నాయకులు సత్తిరాజు, సౌకత్ ఖాన్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల మధ్యకు జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి, ఎంపీటీసీ అభ్యర్థి కుంజ భద్రం

కుక్కునూరు అక్టోబర్ 31 (మి వార్తా ప్రతినిధి) కుక్కునూరు మండలం కివ్వాక గ్రామంలో ఈ రోజు కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి బొంతు కోమలాదేవి, ఎంపీటీసీ అభ్యర్థి కుంజ భద్రం గ్రామ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను, గ్రామ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.
కివ్వాక గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహం మధ్య ప్రచారం కొనసాగింది. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, ప్రతి ఒక్కరినీ కలుసుకుంటూ అభ్యర్థులు తమ ప్రచారాన్ని కొనసాగించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కుమ్మూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం



చింతూరు, అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి : తుమ్మల,కుమ్మూరు, గంగానమెట్ట,లచ్చగూడెం పంచాయతీల వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్యామల శోభన,చింతూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి సవలం అమల ఎన్నికల ప్రచారంలో భాగంగా కుమ్మూరు పంచాయతీలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ తమ అభ్యర్థులకు మద్దతు తెలియజేయాలని ఓటర్లను కోరారు.స్థానిక సమస్యలు, గ్రామాల అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ సర్పంచులు ముచ్చిక నాగార్జున, వేక ప్రసాద్, ఉయిక సుబ్బలక్ష్మి, రాత్తయ్య, వెంకట్, మారయ్య, వెట్టి కన్నారావు, వేక శేఖర్, సోయం మహేష్, రాము,సరిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎండపల్లి గ్రామంలో ఆవుల కోటి వీరారెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి



పుల్లలచెరువు, అక్టోబర్ 31 (మీ వార్త) పుల్లలచెరువు మండలంలో ఎండ్రపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఆవుల కోటి వీరారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ విధానాలు, తమ అభ్యర్థిత్వం గురించి ప్రజలకు వివరించారు.గ్రామంలో పర్యటించిన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమవుతూ సాగిన ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆవుల కోటి వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తును గుర్తుంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ నర్సాపురం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంబాల, చిక్కాల



పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 31 : మండలంలోని ఎస్ నర్సాపురంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జి కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు చిక్కాల రామారావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ రాజేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థి మాసా అమ్మాజీని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తమ అమూల్యమైన రెండు ఓట్లును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పల్లెల వెంకట్, పల్లెల కృష్ణ అర్జునరావు, నందికల్ల అప్పారావు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేపట్టిన ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు





పాయకరావుపేట, అక్టోబరు 31 మీ వార్త ప్రతినిధి,పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం, నాటు సారా రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సత్యవరం జంక్షన్,శ్రీరాంపురం జంక్షన్ వద్ద వాహనాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎలక్షన్ తనిఖీల్లో భాగంగా అనుమానాస్పద కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆపి డిక్కీలు, సీట్లు క్రింద క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే ఎక్సైజ్ స్టేషన్ కు తెలియజేయాలని ఎస్ హెచ్ ఒ జి శ్రీనివాసు తెలిపారు.

అభివృద్ధికి బాసటగా నిలవండి ఎమ్మెల్యే బొలిశెట్టి





తాడేపల్లిగూడెం అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం మండలంలో కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగుదేశం జెడ్పీటీసీ అభ్యర్థి నేకూరి కిరణ్ కుమార్ ను, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికు బాసటగా నిలవాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం మండలంలో శనివారం సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరు, ఆరుళ్ల, కృష్ణాయపాలెం, నవాబుపాలెం, జగన్నాధపురం, మాధవరం, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం, గొల్లగూడెం, మోదుగుగుంట, మెట్ట ఉప్పరగూడెం, ఇటుకలగుంట, లింగారాయుడుగూడెం, ఉప్పరగూడెం, తాళ్లపాలెం, దండగర్ర, ఆరుగొలను, కొత్తూరు గ్రామాల్లో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుతో గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అభ్యర్థి నేకూరి కిరణ్ కుమార్ తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు, బీజేపీ నియోజకవర్గ నాయకులు ఈతకోట తాతాజీ, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు సిద్ధా వీర్రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు సమయమంతుల కాశి, బీజేపీ నాయకులు నరిశె సోమేశ్వరరావు, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వై సి పి జడ్పీటీసీ ప్రచారంలో అపూర్వ మైన ఆదరణ.





అనంతగిరి సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం
జడ్పిటిసి అభ్యర్థి దూరు జయవర్ధిని.

అనంతగిరి అక్టోబర్ 31 (మీ వార్త) అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతగిరి జడ్పీటీసీ అభ్యర్థి దూరు జయవర్తినికి ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభిస్తోంది. మండలంలో ఆమె చేపడుతున్న ప్రచార పర్యటనలకు గ్రామగ్రామాన ప్రజలు,మహిళలు, యువకులు బారులు తీరి అశేష జనవాహిని మధ్య ఘనస్వాగతం పలుకుతున్నారు.శనివారం మండల పరిధిలోని వేంగడా,పైనంపాడు,కివర్ల,పెద్దకోట, పినకోట,జీనబడు వివిధ గ్రామ పంచాయతీలలో జరిగిన విస్తృత ప్రచారంలో జడ్పిటిసి జయవర్తిని ఎంపీటీసీ కొన్నోడి.చంపవతి బాడం.నాగేశ్వరరావు కాదేల.అనూష్ జన్ని.జోగారావు పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి, మంగళహారతులతో నీరాజనాలు అర్పించారు. ప్రజల ప్రేమాభిమానాల నడుమ ప్రచారం హోరెత్తింది.మండలం ప్రతి గ్రామపంచాయతీకి మౌలిక సదుపాయం,ఈ సందర్భంగా అభ్యర్థి జయవర్తిని మాట్లాడుతూ..అనంతగిరి మండలంలో ప్రతీ గ్రామానికి తాగునీరు,సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ వంటి మౌలిక సదుపాయం కల్పించడమే నా ప్రథమ కర్తవ్యం అన్నారు.స్థానికుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని మాపై నమ్మకంతో మీ విలువైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి మాకు అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణలు, మహిళల మద్దతు. ప్రతి గ్రామంలోనూ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైసిపి అభ్యర్థులను తమ మద్దతు తెలిపారు.యువకులు ప్రచార హోరును మరింత వేడెక్కించారు.స్థానికంగా ఉన్న రైతులు,వృద్ధులు,సమస్యలను స్వయంగా ఆమె అడిగి తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని జయవర్తిని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ,పార్టీ ప్రధాన కార్యదర్శి డోనేరు దానియేలు,మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర,అనంతగిరి మండల బూత్ కమిటీ ఇన్చార్జి సెంబీ సుందర్ రావు,మాజీ సర్పంచ్ శిరిగం గణేష్ స్థానిక నాయకులు కార్యకర్తలు,అభిమానులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వర్షం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, శాస్త్రవేత్తల బృందం.

పెడన అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి) ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, శాస్త్రవేత్తల బృందం, డా.కే.నాగేంద్ర, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, మచిలీపట్నం డా.యం.వెంకట లక్ష్మి (సస్య పోషణ), కే.వి.కే, ఘంటసాల నీట మునిగిన వరి పొలాలను గూడూరు మండలం, రాయవరం, కంచకోడూరు, రామరాజుపాలెం గ్రామలలో సందర్శించారు. ఇందులో భాగంగా ప్రస్తుత కాలంలో వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలీ. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు: కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వర్షం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. పంట కోత పూర్తయిన ప్రాంతంలో ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేసుకోవాలి. పొలంలో అదనపు వర్షపు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలు సిద్ధం చేయాలి. కోసిన పనలను పొలంలో వదిలేయకుండా సురక్షితమైన ఎత్తైన ప్రదేశానికి తరలించాలి. నీరు తీసిన తర్వాత పంటను పరిశీలించి, తెగుళ్లు లేదా పురుగు లక్షణాలు



కనిపించినప్పుడు శాస్త్రవేత్తలు లేదా వ్యవసాయ అధికారుల సలహాలతో తగిన చర్యలు తీసుకోవాలి. పొలాల్లో నిల్వ నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలి. వర్షాల అనంతరం మురుగునీటిని బయటకు పంపిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. కాండం కుళ్లు తెగులు లేదా పొట్ట కుళ్లు తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా వ్యాలిడమైసిన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.అంతేకాకుండా, తేమ ఎక్కువగా ఉన్నప్పుడు మానిపండు తెగులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అలానే రైతు సోదరులకు రియా,కే.వి.కే, ఘంటశాల (7948501122) కి కాల్ చేయడం ద్వారా అధిక వర్షాల వలన పంట లో గల సమస్యల నుండి సవరణ చర్యలు అందుబాటులో ఉన్నది అని వివరించారు. ఇందులో అభ్యుదయ రైతులు మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం ఎంపీటీసీ అభ్యర్థి గుంటుపల్లి మెర్సి



తాడేపల్లిగూడెం అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి) గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం అని చిన తాడేపల్లి ఎంపీటీసీ (టీడీపీ) కూటమి అభ్యర్థిని గుంటుపల్లి మెర్సీ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం మండలం చింతదేపల్లిలో ఆమె స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్న తాడేపల్లి, రామన్నగూడెం గ్రామాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తనను ఎంపీటీసీ అభ్యర్థినిగా గెలిపిస్తే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ ల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి స్థానిక కూటమి నాయకుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.



ఎంపీటీసీ అభ్యర్థిగా తనకు, జడ్పిటిసి అభ్యర్థిగా నేకూరి కిరణ్ కుమార్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అత్తంటి వెంకట్రావు, చిటికెన శ్రీనివాసరావు, పరిమి వెంకటేశ్వరరావు, పిచ్చికల అమ్మన రాజు, గుల్లపల్లి ధర్మరాజు, మాజీ సర్పంచ్ గుండేపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు గ్రామంలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ 2 అభ్యర్థి నలిగిలి కిరణ్ కుమార్ ఎన్నికల ప్రచారం



గూడూరు అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి) గూడూరు గ్రామంలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ 2 అభ్యర్థి నలిగిలి కిరణ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మండల టిడిపి కార్యదర్శి యర ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బేతల స్వామి, బచ్చుల రామాంజనేయులు, రావి సత్యనారాయణ, మాగంటి నాగరాజు,అలుగు సారథి,అట్లూరి శ్రీను, దావు చంద్రశేఖర్, మరియు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

28వ వార్డు అభివృద్ధికి గుల్లంకి మాధవరావుకు అవకాశం కల్పించాలి

కృష్ణా జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జునరావు



పెడన: అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి) పెడన పట్టణంలోని 28వ వార్డు కూటమి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుల్లంకి మాధవరావుకు గూడవల్లి కృష్ణార్జునరావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని అభ్యర్థికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కృష్ణా జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జునరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ మాజీ డైరెక్టర్ బొడ్డు వేణు గోపాల రావు , పెడన మండలం నందమూరు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు, కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిచ్చుక ప్రసాదు, టిడిపి నాయకులు కూటమి నాయకులు , ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

టోకూరు,కొండిబ ఎంపిటిసి సెగ్మెంట్‌లో దూసుకుపోతున్న కూటమి నాయకులు.



అనంతగిరి,అక్టోబర్ 31 (మీ వార్త) అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం టోకూరు,కొండిబ సెగ్మెంట్‌లో బీజేపీ,జనసేన,టీడీపీ కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి అడ్డాల సోమరాజు,ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ,తనకు మద్దతు తెలిపి ఎంపీటీసీగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొని అడ్డాల సోమరాజు కు మద్దతుగా ప్రచారం చేపట్టారు.

నేడు కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయ్యండి



లింగపాలెం, అక్టోబర్ 32 (మీ వార్త విలేఖరి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నేడు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థిని శ్రీమతి ముసునూరి వెంకట సరోజిని తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు బోగోలు , కల రాయన గూడెం మరియు అయ్యపరాజుగూడెం గ్రామాల పరిధిలోని ఎన్నికల ప్రచారం లో పాల్గొంటారు. ఉదయం 8.00 గంటల నుంచి బోగోలు ,లో ప్రచార కార్యక్రమం ప్రారంభం అవుతుంది. మధ్యాహ్న భోజన విరామం అనంతరశీ. ధర్మాజిగూడెం గ్రామం పరిధిలోని ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు టీడీపీ మండల అధ్యక్షులు గరిమెళ్ల చలపతిరావు తెలిపారు.

త్రిపురపెంటవీడులో వైసీపీ, సీపీఎం ఇంటింటి ప్రచారం హోరు!

జడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థి అపకా సమ్మక్కకు మద్దతుగా ప్రచారం

ప్రజాసేవకు అవకాశం కల్పించండి.. అభ్యర్థుల విజయం కోసం నాయకుల విజ్ఞప్తి



ఎటపాక, అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. త్రిపురపెంటవీడు ఎంపీటీసీ పరిధిలో వైఎస్సార్‌సీపీ, సీపీఎం శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. జడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థి అపకా సమ్మక్క విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. త్రిపురపెంటవీడు ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచిన తమకు అవకాశం కల్పించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు గుప్పించారు. గతంలో ఇంటింటికీ రేషన్ అందించే విధానాన్ని మార్చి, ప్రజలు రేషన్ దుకాణాల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. ఎరువుల కొనుగోలుకు సైతం యాప్‌పై ఆధారపడాల్సి వస్తోందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం కోసం జడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరి, త్రిపురపెంటవీడు ఎంపీటీసీ అభ్యర్థి అపకా సమ్మక్కకు మద్దతు తెలపాలని కోరారు. ఎన్నికల్లో తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గోసు ప్రశాంత్ , మర్లపాటి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ మోసం కన్నా , వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా.
ఎంపీటీసీ అభ్యర్థి తోట వెంకటరమణ.



జీలుగుమిల్లి .(మీ వార్త ప్రతినిధి) రాచన్నగూడెం కూటమి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి తోట వెంకటరమణ ప్రచారంలో దూసుకుపోతున్నారు, శనివారం గ్రామాలలో ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనులు వివరిస్తూ తనకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ., ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా తను పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు.ఎంపీటీసీగా మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ., ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులుమోలు శివాజీ . పూసం ఉదయ్ . తోట పండు.తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తుంది అనవసర రాద్ధాంతమే

కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయండి

బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



కరీంనగర్ ఓటమి భయంతో అలమటిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఉనికిని చాటుకోవడానికే నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిరసన రాజకీయ డ్రామా మొదలుపెట్టిందని , రాజ్యాంగ పరిరక్షణ పేరిట , ఎన్నికల సంఘం , ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తున్నది అనవసర రాద్ధాంతమేనని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఘాటుగా విమర్శించారు. నంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, మహిళా ప్రజా ప్రతినిధులు , ముఖ్య నేతల తో సన్నాక సమావేశం కరీంనగర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని అతిధి హోటల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ స్వతంత్ర రాజ్యాంగ సంస్థలైన కేంద్ర ఎన్నికల సంఘం పై బురదజల్లుతూ, రాజ్యాంగం ప్రమాదంలో ఉందనే నిరాధార ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా నవంబర్ 1న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో తలపెట్టిన నిరసన కార్యక్రమం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్య వైఖరి, ఆయన రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు "పోలీసులకు, లాఠీలకు భయపడకండి" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ ప్రజలను, కార్యకర్తలను రెచ్చగొట్టడం ఉసికొల్పేలా మాట్లాడటమే కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగని శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ లు మాట్లాడుతూప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను దిగజార్చేందుకు "ఓట్ల చోరీ", ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రాజ్యాంగ వ్యవస్థల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అపనమ్మకాన్ని మళ్లీ బయటపెట్టుకుందన్నారు. చట్టబద్ధమైన సవరణలకు, ఈవీఎం సంస్కరణలకు చట్టసభల్లో చర్చించాల్సిన విపక్షం, వీధుల్లో నిరసనలు చేస్తూ అశాంతిని సృష్టించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. పండుగల సీజన్ కొనసాగుతున్న సమయంలో రామ్‌లీలా మైదానంలో 10 లక్షల మందితో భారీ ర్యాలీ నిర్వహించడం వల్ల పాత, కొత్త ఢిల్లీ వ్యాపారాలు దెబ్బతింటాయని, రద్దీతో కోట్లాది రూపాయల వ్యాపారం నిలిచిపోతుందని ఢిల్లీ వ్యాపార సంఘాలు సోనియా గాంధీకి లేఖ రాసినప్పటికీ కాంగ్రెస్ స్పందించకపోవడం దారుణమని, ప్రజల, వ్యాపారుల శ్రేయస్సు కంటే తమ రాజకీయ లబ్ధే ముఖ్యాంశమని కాంగ్రెస్ నిరూపించిందనే విషయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు.
దేశంలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, ఇటీవల పలు రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందన్నారు. అందుకే కాంగ్రెస్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తుందని , ఎన్నికల వ్యవస్థపై అపనమ్మకం కలిగించి ఓటమికి ముందస్తు సాకులు వెతుక్కునే ప్రయత్నం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రధానంగా రాహుల్ గాంధీ ఒక "అరాచక శక్తిగా" మారి దేశ ప్రతిష్టను, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీస్తున్నారని, ఎన్నికల్లో గెలవలేక ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం , ఎస్ ఐ ఆర్ ల పై కాంగ్రెస్ వివాదాలను లేవనెత్తి నిరసనలు చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం లాంటిదన్నారు. కాంగ్రెస్ చేపట్టిన "నవంబర్ 1 రామ్‌లీలా నిరసన" రాజ్యాంగ పరిరక్షణ కోసం కాదని, కాంగ్రెస్ రాజకీయ క్రీడలో భాగమని స్పష్టం చేశారు . దేశంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను , అరాచక పద్ధతులను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలు ,యువత , మహిళలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, ,సర్పంచ్ లు వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



తాడేపల్లిగూడెం, అక్టోబర్ 31 (మీ వార్త ప్రతినిధి) 1920 అక్టోబర్ 31న బొంబాయిలో లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆవిర్భవించిన ఏఐటీయూసీ 106 వసంతాలు పూర్తి చేసుకుని 107వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిగూడెంలోని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సీడబ్ల్యూసీ, ఏరియా హాస్పిటల్, మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ల వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాడికొండ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. లక్ష్మణరావు మాట్లాడుతూ 8 గంటల పని, కనీస వేతనం, ట్రేడ్ యూనియన్ చట్టాలు ఏఐటీయూసీ పోరాట ఫలితాలేనన్నారు. 4 లేబర్ కోడ్లతో కార్మిక హక్కులను కాలరాయడాన్ని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను వారు వ్యతిరేకించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, స్కీమ్ వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, గిగ్ వర్కర్లకు రక్షణ చట్టం తదితర డిమాండ్లను వారు వినిపించారు.

ప్రచార రథంపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక





పెడన అక్టోబర్ 31(మీ వార్త ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార రథంపై పర్యటిస్తూ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలకు అభివాదం తెలియజేసిన కృష్ణా జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక,ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి శ్రీ బొర్రా రమేష్ , ఎంపీటీసీ అభ్యర్థి శ్రీ చిప్పల వెంకటరాజు కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరారు.ప్రచార రథం ద్వారా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు...

ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ జడ్పీటీసీ తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు



అంబాజీపేట, అక్టోబర్ 31 (మీ వార్త విలేఖరి):మండల పరిధిలోని వైస్సార్సీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.చిరతపూడి మరియు ఇసుకపూడి గ్రామం తో పాటు ముక్కామల గ్రామాలలో జడ్పీటీసీ అభ్యర్థిని విత్తనాల దుర్గాభవాని శేఖర్ తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు శ్రీమతి గుత్తుల డా.భారతి సత్యనారాయణ, కాండ్రేగుల వర ప్రసాద్ , వాసంశెట్టి సుబ్బలక్ష్మి గడప గడపకు ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో పి. గన్నవరం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు పి.కె రావు, ఎం.ఎం శేట్టి , మైలే ఆనందరావు ,కొర్లపాటి కోటబాబు, నక్కా సత్యనారాయణ,కుసుమ ఆనందరాజు,దంగేటి సూర్యనారాయణ, యల్లమిల్లి జయబాబు ,తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంపీటీసీగా బోడెక భోగేశ్వరరావుని జెడ్పిటిసిగా కోర్సు సూరమ్మ ని గెలిపించండి.

చందా ప్రసాద్.



జీలుగుమిల్లి (. మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో శనివారం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సందా ప్రసాద్ ఆధ్వర్యంలో జడ్పిటిసి అభ్యర్థి కోర్సా సూరమ్మ, ఎంపిటిసి అభ్యర్థి బోడిక భోగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. ఈ సందర్భంగా చందా ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అవినీతి పాలనకు చరమగీతం పాడాలంటే ఓటు అనే వజ్రాయుధం ఒక్కటే మార్గం అని చందా ప్రసాద్ అన్నారు. మీ అమూల్యమైన ఓటుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, గత వైసిపి ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఎంతో ఉందని ప్రజలే చెపుతున్నారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పల రాంపండు,బోడిక వీరలక్ష్మి, శ్రీపతి సాయి. తిరుమల మహేష్, భాస్కర్ తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్..

వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘ఈఎన్ఈ రీపీట్’ టాలెండ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!



నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు.



పా. రంజిత్ ‘వేట్టువం’ రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ ‘వేట్టువం’ విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపొకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ ‘మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్’ తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ‘రంగస్థలం’ వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. ‘రంగస్థలం’లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.